www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -274 గురువారం 19 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



ధరణి స్థానంలో భూ భారతి

- ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు
- ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం
- ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు
- వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు
- గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం
- అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం
- గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి

,హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూభారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని.. ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం.

మిగతాది 2లో...

ఆదానీ అవినీతికి మోడీ ముసుగు

- అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు
- ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే
- అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా
- హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా
- రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు
- ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు

2లో.

తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

అభ్యుదయ కవి లక్ష్మీ నారాయణ అత్యున్నత పురస్కారం

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ ను గెలుచుకున్న కవి

న్యూఢిల్లీ డిసెంబర్ 18 ప్రజావినికిడి:
కేంద్ర ప్రభుతం ఉత్తమ సాహిత్యాన్ని అందించే సృజనాత్మక సాహిత్యవేత్తలకు ప్రతి సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందజేస్తుంది. భారతీయ సాహిత్య పురస్కారాల్లో అత్యున్నతమైన పురస్కారంగా ప్రసిద్ధిగాంచిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ 2024 సంవత్సరానికి గాను పలు భాషలకు చెందిన సాహితీ వేత్తల కథలు, కవితలు, సంపుటాలకు ఈ అత్యుత్తమ పురష్కారం అందుకోనున్నారు. తెలుగు భాషలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకి చెందిన ప్రముఖ కవి, న్యాయవాది కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ కోసం ఎంపికయ్యారు. లక్ష్మీ నారాయణ వృత్తి రీత్యా న్యాయవాది. మిగతాది 2లో...

ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,డిసెంబర్ 18 ప్రజావినికిడి:
ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఖాకీ చొక్కాలు ధరించి తెలంగాణ అసెంబ్లీకి బయల్దేరారు. ఆటో కార్మికులను ఆదుకోవాలంటూ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. మిగతాది 2లో...

లగచర్ల కేసులో నిందితులకు బెయిల్

సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన నాంపల్లి కోర్టు

ఏ-2 నిందితుడు సురేశ్‌కు బెయిల్ నిరాకరణ

హైదరాబాద్,డిసెంబర్ 18 ప్రజావినికిడి:
వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. లగచర్ల కేసులో నరేందర్ రెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఈ రోజు బెయిల్ మంజూరు చేసింది. అతనితో పాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న 24 మందికి కూడా కోర్టు బెయిల్ ఇచ్చింది.పట్నం నరేందర్ రెడ్డి రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మిగతా రైతులు రూ.20 వేల వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలని తెలిపింది. ఈ కేసులో ఏ-2 నిందితుడిగా ఉన్న సురేశ్‌కు మాత్రం నాంపల్లి కోర్టు బెయిల్‌ను నిరాకరించింది.

31 మంది సభ్యులతో జేపీసీ

జమిలి ఎన్నికలపై జేపీసీ..

కమిటీలో ప్రియాంకగాంధీకి చోటు

21 మంది లోక్ సభ సభ్యులు,

10 మంది రాజ్యసభ సభ్యులు

కమిటీలో సీఎం రమేశ్, బాలశౌరి,

హరీశ్ బాలయోగి,

న్యూఢిలీ డిసెంబర్ 18 ప్రజావినికిడి:
జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేసింది. వివిధ పార్టీలకు చెందిన 31 మందితో జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జేపీసీలో తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం రమేశ్, వల్లభనేని బాలశౌరి ఉన్నారు. ఇటీవలే వయనాడ్ లోక్ సభ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు.లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జమిలి కోసం సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుల పరిశీలన కోసం కేంద్రం జేపీసీని వేసింది.జేపీసీలో లోక్ సభ నుంచి ఉన్న 21 మంది సభ్యుల్లో... పీపీ చౌదరి, సీఎం రమేశ్, బన్సూరి స్వరాజ్, పురుషోత్తంభాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణుదయాల్ రామ్, భర్తృహరి మహ్తాబ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూని, విష్ణు దత్త శర్మ, ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జీఎం హరీశ్ బాలయోగి, సుప్రియా సూలే, శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేని ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది సభ్యుల పేర్లను ప్రతిపాదించారు.

సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన స్పీడ్ బోటు

పలువురు పర్యాటకుల గల్లంతు

21మందిని రక్షించిన కోస్ట్‌గార్డ్ సిబ్బంది



మాల్యా ఆస్తులు అమ్మి బ్యాంకులకు జమ

లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన

నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు

వసూలు చేశామన్న కేంద్ర మంత్రి

మిగతా ఎగవేతదారుల నుంచి మరో

7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి

న్యూఢిల్లీ,హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు.మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులుమిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఆదానీ అవినీతికి మోడీ ముసుగు

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపుర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు. అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)
కాగా, ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల జాబితాను ఇచ్చామని పేర్కొన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇస్తామన్న 12వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్లు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని.. బీఆర్ఎస్ పక్షాన వారికోసం పోరాడతామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, వారికి ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని ఇప్పటికే బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది. కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించింది.

తెలుగోడి సాహిత్య సేవకు పట్టం..

(మొదటి పేజీ తరువాయి)
అంతేకాదు ఆయన అభ్యుదయ కవి. శ్రామిక పక్షపాతిగా పేరు గాంచారు. ప్రస్తుతం అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శిగాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగాను పనిచేస్తున్నారు. 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా గుర్తింపు పొందారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థానాన్ని ప్రారంభించారు. వివిధ విమర్శనా గ్రంథాలను, సాహిత్యవ్యాసాల సంపుటి , కవిత్వాన్ని రచించారు. ఇప్పటికే ఆయన తెలుగు భాషాపురస్కారం, సుంకర సత్యనారాయణ స్మారక పురస్కారం, మిలీనియం లాయర్ పురస్కారం లను అందుకున్నారు. లక్ష్మీ నారాయణ 1954, అక్టోబర్ 24వ తేదీన గుంటూరు జిల్లా నూజెండ్ల మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గోవిందరెడ్డి, లింగమ్మ దంపతులకు జన్మించారు. మధ్యతరగతి కుటుంబం.. తండ్రి ఓ సామాన్య రైతు.. బిఏ డిగ్రీ చదివిన తర్వాత బీఎల్ చేశారు. గుంటూరులో న్యాయవాద వృత్తిని చేపట్టారు. భార్య పేరు గీత, టీచర్ గా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 21 భాషలకుగాను కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను సాహిత్య అకాడమీ ప్రకటించింది. బెంగాలీ, ఉర్దూ, డోగ్రీ భాషలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటించనున్నారు. పురస్కరాలకు ఎంపికయిన రచయితలకు వచ్చే సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఈ పురస్కరాలను అందజేయనుంది. శాలువా తో సన్మానం చేసి ఆ అవార్డు కింద లక్ష రూపాయల నగదును బహుమతిగా అందజేయనున్నారు. ఈ అవార్డ్ కోసం తెలుగు బాష నుంచి మొత్తం 14 పుస్తకాలను సిఫార్స్ చేసినట్లు.. అందులో దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటిక ఎంపికఅయినట్లు తెలుస్తోంది.

మాల్యా ఆస్తులు అమ్మి బ్యాంకులకు జమ

(మొదటి పేజీ తరువాయి)
ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు.మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందనినిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గు

పార్లమెంట్ ఆవరణ ముందు అంబేడ్కర్ చిత్రాలతో నిరసన

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హోం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి-ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్‌పరివార్ భావిస్తోందని అన్నారు. 'నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి' ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. మంగళవారం రాజ్యసభలో చర్చ నేపథ్యంలో అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్న సంగతి తెలిసిందే. హోంమంత్రి వ్యాఖ్యలను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అంబేద్కర్ చిత్రాలు ప్రదర్శిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీలు నిరసన తెలిపారు. అలాగే అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేశాయి. ఆ నిరసనల్లో రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు.

ధరణి స్థానంలో భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)
18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్న దాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం'అని పొంగులేటి సభలో వివరించారు. తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ -భూభారతి చట్టాన్ని రూపొందించామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. 33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేసముద్రం మండలం నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్లలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనెంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి -2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు.

సముద్రంలో ఫెర్రీని ఢీకొట్టిన స్పీడ్ బోటు

పలువురు పర్యాటకుల గల్లంతు 21మందిని రక్షించిన కోస్ట్‌గార్డ్ సిబ్బంది

ముంబై డిసెంబర్ 18 ప్రజావినికిడి:
దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని సముద్రంలో ప్రయాణికులతో నిండిన పడవ బోల్తా పడింది. ఈ ఘటనలో బోటులో ఉన్న ప్రయాణికులంతా నీటిలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు మరో బోటులో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో బోటులో 60 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కొంత మందిని రక్షించారు. ఒకరు మృతి చెందినట్లు సమాచారం. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పడవ గేట్‌వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా వైపు వెళుతోంది. బుధవారం(డిసెంబర్ 18) మధ్యాహ్నం ఈ ఘటన



జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ సమయంలో అస్పష్టమైన వాతావరణం కారణంగా, పెద్ద సంఖ్యలో పర్యాటకులు గేట్‌వే ఆఫ్ ఇండియాకు చేరుకున్నారు. వీరిలో చాలా మంది బోటింగ్‌కు కూడా సముద్రంలోకి వెళ్లారు. కొందరు పర్యాటకులు స్పీడ్ బోటులో ఎలిఫెంటా వైపు వెళ్తున్నారని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. వారి పడవ ఒడ్డు నుంచి 50 మీటర్ల లోపలికి వెళ్లగానే ఒక్కసారిగా ఏదో జరిగి మునిగిపోవడం ప్రారంభించింది. యాదృచ్ఛికంగా, ఒక పెద్ద పడవ అక్కడికి చేరుకుంది. మునిగిపోతున్న పడవ నుండి కొంతమంది ప్రయాణికులను పెద్ద పడవలోకి తీసుకువెళ్లారు. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సమాచారం అందుకున్న వెంటనే, అనేక ఇతర బోట్లతో సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రమాదంలో ఒకరి మృతి చెందగా, 21 మందిని కోస్ట్‌గార్డ్ రక్షించింది. మిగిలి ప్రయాణీకులను రక్షించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రమాద సమయంలో పడవలో 66 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బోటులో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారులు గల్లంతైన వారి ఆచూకీ కోసం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం డైవర్ల బృందాన్ని సముద్రంలోకి దింపారు.

మళ్లీ పెళ్లి చేసుకున్న మహిళకు చనిపోయిన భర్త ఆస్తిలో వాటా

మద్రాసు హైకోర్టు సంచలన తీర్పు

మద్రాసు, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
భర్త మరణించిన తర్వాత మళ్లీ పెళ్లి చేసుకున్న మహిళకు చనిపోయిన తన భాగస్వామి ఆస్తిలో వాటా ఉంటుందని మద్రాసు హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహ చట్టం కింద మరణించిన తన భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధనేదీ లేదని ఓ కేసు విషయంలో వ్యాఖ్యానించింది. తమిళనాడులోని సేలం ప్రాంతానికి చెందిన మల్లిక అనే మహిళ భర్త చిన్నయ్యన్ కొంత కాలం క్రితం మరణించారు. ఆ తర్వాత ఆమె మళ్లీ పెళ్లి చేసుకున్నారు. అయితే ఆమెకు చనిపోయిన తన భర్త ఆస్తిలో వాటా ఇచ్చేందుకు చిన్నయ్యన్ కుటుంబసభ్యులు నిరాకరించారు. ఆ విషయంలో మల్లిక సేలం జిల్లా కోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆమెకు నిరాశ ఎదురైంది. దివంగత భర్త ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరోధించడానికి ఆమె పునర్వివాహం ఒక కారణమని పేర్కొంది జిల్లా కోర్టు.ఆ తర్వాత దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు మల్లిక. విచారణకు స్వీకరించిన హైకోర్టు, దిగువ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. హిందూ వివాహ చట్టం- మహిళ పునర్వివాహం చేసుకున్నా, మరణించిన ఆమె భర్త ఆస్తిని వారసత్వంగా పొందే హక్కును కల్పిస్తుందని తెలిపింది. మళ్లీ వివాహం చేసుకున్నారనే సాకుతో ఆస్తిని వారసత్వంగా పొందకుండా నిరాకరించే నిబంధన ఏదీ లేదని కోర్టు చెప్పింది. అలాంటి నిబంధన 2005లో రద్దు అయిందని గుర్తు చేసింది. వారసత్వంలో సమానత్వం పాటించాలనే సూత్రాన్ని హైకోర్టు సమర్థించింది. ఆస్తి విషయంలో మహిళలకు సమాన హక్కులు ఉంటాయని గుర్తు చేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 19 డిసెంబర్ 2024

రెండో రోజు క్రికెట్ టోర్న మెంట్ లో 6 జట్లు విజయం..

ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో 11వ బి.స్వామి నాథమ్ క్రికెట్ టోర్నమెంట్ 2025 రెండవ రోజు క్రికెట్ టోర్నమెంట్ ఆటలకు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ముఖ్య అతిథిగా గగన్ మహల్ మైదానికి విచ్చేశారు. కార్యక్రమానికి గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్,సెంట్రల్ యూనియన్ సభ్యులు బొల్లిగిద్ద శంకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్,సభ్యులు కుర్రాడి శ్రీనివాస్, ఖలీద్ అహ్మద్,వైదిక్ శాస్త్ర,ముకీమ్ ఖరేషి, జహంగీర్ పాషా, ముహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్,మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, రెండవ రోజు జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో ఐ.జి.రిజిస్ట్రేషన్, హైదరాబాద్ యూత్ ఫోర్స్,స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్,సెంట్రల్ లైబ్రరీ,డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీస్ మరియు ఎక్సైజ్ ప్రోహిబిషన్ ఆరు జట్లు విజయం సాధించాయి.

అయ్యప్ప స్వామి18వ మహా పడిపూజ..

అన్నదాన ప్రభువు, మాద శంకర్ గురు స్వామి,ఆధ్వర్యంలో, మహా పడిపూజ నిర్వహణ..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): వనస్థలిపురం శాంతినగర్ చౌరస్తా రోడ్ నెంబర్ 3 లో ఉదయం 5 గంటల నుండి అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించ నైనది గురు స్వామి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఇదే రీతిలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహణ ఉంటుంది ప్రతి సంవత్సరం జ్యోతి ప్రజ్వలన చేసే శబరిమల కు హాజరవుతాము మా మా మీద ఆ శబరిమల అయ్యప్ప ఆశీస్సులు మెండుగా పొందుతున్నాము అని తెలియజేశారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమ నిర్వహణ చేశాము సుమారు 450 మంది హాజరైనారు.ఈ కార్యక్రమంలో వామనాచార్యులు పూజారి ముద్ద గౌని సురేష్ గౌడ్ గురు స్వామి ముద్ద గౌని నగేష్ గౌడ్ గురు స్వామి చిర్యాల్ లింగం గురుస్వామి భజన మండలి దాసు గౌడ్ గురు స్వామి బంధువులుతదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్పొరేటర్

ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ లో గల బస్తి దవాఖానను ఆకస్మికంగా అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హాస్పిటల్ లో అందుతున్న వైద్య సేవల గురించి పేషెంట్స్ నీ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైద్యులు సమయానికి వచ్చి రోగులకు అందుబాటులో ఉండాలని,పేషెంట్స్ కు అవసరమైన మాత్రలను ఎప్పటికప్పుడు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు,మల్లేష్ యాదవ్,మహేష్ ముదిరాజ్ వైద్యులు అయేషా అన్వారి, నర్సులు పుష్పలత, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్దను మండలం చేయండి..

- శాసన మండలిలో మొగిలిగిద్ద మండల ప్రస్తావన.. -ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి.

ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ నియోజకవర్గంలోని మొగిలి గిద్ద గ్రామానికి ఎంతో చరిత్ర ఉందని, అన్ని అర్హతలు ఉన్న మొగిలిగిద్ధ గ్రామాన్ని ప్రత్యేకంగా గుర్తించాలని శాసన మండలి లో ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం శాసన మండలి సమావేశాల్లో ఎమ్మెల్సిమాట్లాడుతూ, మండల ఏర్పాటుకు కావలసిన అన్ని అర్హతలు మొగిలి గిద్ధ గ్రామానికి ఉన్నాయన్నారు. బూర్గుల రామకృష్ణారావు, ప్రొఫెసర్ హరగోపాల్ వంటి వారు చదువుకున్న 163 ఏళ్ల నాటి పాఠశాల,పరిసర గ్రామాలలో 25 వేల మంది జనాభా, గతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ భవనాలను మొగిలి గిద్ద గ్రామం కలిగి ఉందన్నారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సొంత జిల్లా కాబట్టి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని సభలో కోరారు. అదేవిధంగా వైద్యారోగ్య శాఖలో 510 జీవో ప్రకారం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై ప్రస్తావించారు. అదేవిధంగా సర్పంచుల పెండింగ్ బిల్లుల గురించి మాట్లాడుతూ, ప్రభుత్వం నిధులను వెంటనే విడుదల చేయాలని సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విధి నిర్వహణలో నాలుగవ అంతస్తు నుండి కిందపడి తీవ్ర గాయాల పాలైన సెంట్రింగ్ కార్మికుడి కుటుంబానికి

5 లక్షల నష్టపరిహారం సిఐటియు ఆధ్వర్యంలో అందజేత..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాసనగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు వెన్నుపూస విరగడం జరిగింది ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్పి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోవడం జరిగింది హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబ సభ్యులు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియడం జరిగింది ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు నాయకులు హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు హాస్పిటల్లో వైద్య ఖర్చులకి మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానుల బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని దాదాపు మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు పాలకాళ్లు, సెంట్రింగ్ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని తీవ్ర గాయాలతో మంచాన్నికే పరిమితమైన కార్మికుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య జిల్లా నాయకులు ఐలాపురం,రాజశేఖర్ శంకర్,చంద్రశేఖర్ మధు తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహాలు ప్రతిష్ట..

అన్నదానం చేసిన మేకం ధనమ్మ లక్ష్మయ్య దంపతులు..

ప్రజావినికిడి,(తుర్కయంజాల్): తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరులోని 15వ వార్డులోని మునగనూరు శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా మూడు రోజుల నుండి నిర్వహించారు. బుధవారం నాడు చివరి దినంగా మేకం ధనమ్మ లక్ష్మయ్య దంపతులు ఆధ్వర్యంలో నవగ్రహాల ప్రతిష్ట మరియు అన్నదానం సమర్పణ చేశారు. అనంతరం మేకం లక్ష్మయ్య మాట్లాడుతూ, మల్లికార్జున స్వామి ఆశీస్సులు మా కుటుంబ సభ్యులపై ఉండాలని అదేవిధంగా ఈ దేవాలయం అభివృద్ధికి ఎంతో కృషి చేశానని,ఇంకా ఈ దేవాలయాన్ని అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మేకం లక్ష్మయ్య అన్నారు.

బస్తి దవాఖాన ను సందర్శించి

ఆసుపత్రిలో సౌకర్యాలను కార్పొరేటర్ పరిశీలించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):బుధవారంరోజు ప్రజవిదస్ ఫేస్ 1 లో వున్నటువంటి బస్తీ దవాఖానాలో కాలనీ వాసులు వినతి మేరకు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది.ఆసుపత్రిలో సౌకర్యాలను కార్పొరేటర్ పరిశీలించారు.బస్తీ దవాఖానలో ప్రజలకు సరైనటువంటి సమయంలో అందుబాటులో వుండాలని నూతన వచ్చిన కొత్తపేట యూ పిహెచ్సి డాక్టర్ సౌమ్య ని, ఇంచార్జీ రేష్మా ని కోరారు. ఆసుపత్రిలో వున్నటువంటి చిన్న చిన్న సమస్యలపైన చర్యలు తీసుకొనేలా చూస్తామని,ఎ సమస్య వచ్చిన ఎలాంటి ఇబ్బందులు వున్న తనని కాలనీ అసోసియేషన్ సభ్యులను సంప్రదించాలనీ వైద్యాధికారులను కోరారు.అనంతరం వారు డాక్టర్ సమక్షంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ పర్యవేక్షణలో కాలనీ అధ్యక్షుడు రామారావు,సెక్రెటరీ ప్రసాద్,లింగేశ్వర్, సాయి,రవి,రమణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ లోని సెంట్ ఇగ్నేటస్ చర్చలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండగ సందర్భంగా వారితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రైస్తవులు పవిత్రంగా పూజించే క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి,రంజిత్ రెడ్డి,చర్చ కమిటీ సభ్యులు రాజారెడ్డి, స్లీవా రెడ్డి,అర్ల రెడ్డి, బాల్ రెడ్డి,ప్రశాంత్, ప్రణీత్,సతీష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రులని కలిసిన అందె బాబయ్య..

ప్రజావినికిడి,(షాద్ నగర్): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్నటువంటి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి,బండి సంజయ్ ని అదేవిధంగా స్థానిక ఎంపీకీకే అరుణ,మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎంపీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారితో పాటు బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ,శంకర్,రామన్ గౌడ్,తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారింది

: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
అసెంబ్లీ శీతాకాల సమావేశాల ప్రశ్నోత్తరాలలో భాగంగా "విద్యార్థులకు విదేశీ విద్య ఉపకార వేతనాలపై" అంశంపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించగా ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం లభించలేదు . ఈ ప్రశ్నోత్తరాలలో భాగంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,ఎస్సీ, ఎస్టి,బీసీ,మైనారిటీ, బ్రాహ్మణ, అగ్రవర్ణాల కులాలకు చెందిన పేద, మధ్య తరగతి విద్యార్థులు తమ ఉన్నత విద్యకై,ఉజ్వల భవిష్యత్తుకై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలను విద్యార్థులకు అందజేస్తూ విదేశీ విద్యను ప్రోత్సహిస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం విదేశీ విద్యను నిర్వీర్యం చేస్తూ పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయక విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తోంది.మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రభుత్వం విదేశీ విద్యపై 100 కోట్లు వెచ్చించేందుకు ఎందుకు వెనకాడుతున్నారో ప్రభుత్వం తెలియజేయాలి.విదేశీ విద్యపై బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం నుంచి పొంతనలేని సమాధానాలు లభిస్తున్నాయి.ఇక్కడ అంకెల గారడే తప్పా విదేశీ విద్య ఆచరణలో ప్రభుత్వానికి నిబద్ధతలేదనేది స్పష్టమవుతోంది.విదేశీ విద్య ఉపకార వేతనాలపై ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నారా..? అని ప్రశ్నిస్తే ఏమీ లేవు అంటూనే మరో పక్క 104 కోట్ల బకాయిలను చూపించడం,అసలు ఎన్ని దఫాలు చెల్లించారు,ఇంకా ఎన్ని దఫాలు పెండింగ్లో ఉన్నాయంటే సరైన సమాధానం లేదు. మంత్రి దేశీ విద్య ఉపకార వేతనాలపై ఒకటి అలాగే రెండవ ఇన్స్టాల్మెంట్లు పెండింగ్లో ఉన్నాయని చెబుతున్నారు.గత ప్రభుత్వ హయాంలోనే 2023 డిసెంబర్ వరకు 7801 మంది విద్యార్థుల కోసం దాదాపు 1131.56 కోట్ల రూపాయలు చెల్లించి మొదటి దఫా ఇన్స్టాల్మెంటును పూర్తిగా చెల్లించడం జరిగింది.ప్రభుత్వ మాత్రం రెండు, మూడో దఫా ఇన్స్టాల్మెంట్లలో బకాయిలను చెల్లించాల్సి ఉండగా గత పది సంవత్సరాల విదేశీ విద్య ఉపకార వేతనాల చెల్లింపు పై చర్చిస్తూ సభను, ప్రజలను గందరగోళానికి గురిచేస్తోంది.మేము గత ప్రభుత్వ హయాంలో 20 లక్షల రూపాయలు విదేశీ విద్య ఉపకార వేతనాలకు చెల్లిస్తే.. కాంగ్రెస్ పార్టీ 25 లక్షల రూపాయలు ఇస్తామంటూ మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి, సంవత్సరం గడుస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకపోవడం విచారకరం.కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు తయారయింది విదేశీ విద్య ఉపకార వేతనాల విద్యార్థుల తీరు.ప్రభుత్వాన్ని నమ్ముకొని విదేశీ విద్య ఉపకార వేతనాలపై విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అక్కడ ఇరుక్కుపోయి, ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పదేపదే చెబుతున్న విదేశీ విద్య ఉపకార వేతనాల భవిష్యత్తు ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు ప్రశ్నార్ధకంగా మారింది.ప్రభుత్వంలో నేడు 10% కమీషన్లు ఇస్తేనే బిల్లులు చెల్లించే పరిస్థితి తయారయింది. ఇకనైనా ప్రభుత్వం 10% కమీషన్లు బంద్ చేసి విదేశీ విద్య ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

ఫార్ములా-ఈ రేస్ అంశంపై రాష్ట్ర శాసనసభలో చర్చ జరిపించాలి

:శాసన సభాపతికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం హరీష్ రావు నేతృత్వంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అలాగే ఇతర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు శాసన సభాపతి గడ్డం ప్రసాద్ ని కలిసి గత కొంతకాలంగా ఫార్ములా-ఈ రేస్ పై వస్తున్న నిరాధార ఆరోపణలపై శాసనసభలో చర్చ జరిపించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఫార్ములా - ఈ" రేస్ నిర్వహణలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎటువంటి పొరపాట్లు చేయలేదని, నిబంధనల మేరకే "ఫార్ములా - ఈ" నిర్వాహకులకు చెల్లింపులు జరిగాయని మా నాయకులు కేటిఆర్ ఇప్పటికే స్పష్టం చేశారని, ప్రభుత్వం మాత్రం "ఫార్ములా-ఈ" రేసింగ్ వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ కక్షపూరితంగా బిఆర్ఎస్ పార్టీపై, కేటీఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగు గోడల మధ్య కాదు నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు నిజా నిజాలు తెలియజేసేందుకు అసెంబ్లీ వేదికగా మా నాయకులు కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉన్నారని,కాబట్టి ఈ అంశాన్ని సభలో చర్చించేలా సభాపతి నిర్ణయం తీసుకోవాలి.అనివారు కోరారు.

జిహెచ్ఎంసి ముక్కు పిండి వసూలు చేస్తున్న టాక్స్ ల ను డివిజన్ అభివృద్ధికి విడుదల చేయాలి

: జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్పొరేటర్లందరూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ వారి కార్యాలయం కి వెళుతుండగా అడ్డుకొని నిరసన వ్యక్తం తెలియజేశారు.ఈ సందర్భంగా నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, ఇంతకుముందున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మా ఎల్బీనగర్ నుంచి ట్యాక్స్ లు వసూలు చేసి పాతబస్తీలకే నిధులు మళ్ళించారని ఎన్నోసార్లు కమిషనర్ కు మేయర్ కు మొర పెట్టుకోవడం జరిగింది.పోయింది దరిద్రపు ప్రభుత్వం అనుకున్నాం,కానీ వచ్చిన కొత్త ప్రభుత్వం ఐఏఎస్ లను జోనల్ కమిషనర్ గా నియమించడం సంతోషంగా భావించాం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా వచ్చిన నిధులను అధికారులను ఒత్తిడి చేసి మళ్లీ పాత బస్తీర్ణలోకి నిధులను దారి మళ్లిస్తూ శివారు ప్రాంతాలైన మన్సూరాబాద్,హయత్ నగర్,నాగోల్,బి.ఎన్ రెడ్డి అదేవిధంగా ఇతర డివిజన్ లో కనీసం పది నెలల నుండి కనీసం ఒక్క స్ట్రీట్ లైట్లు లేదు,నూతన సీ.సీ రోడ్లు వేయలేని పరిస్థితుల్లో ఉండడంతో డివిజన్ ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని జోనల్ కమిషనర్ ని వారి కార్యాలయం వెళ్లకుండా అడ్డుకొని నిరసన తెలియజేయడం జరిగింది అని అన్నారు.అదేవిధంగా నిరసన తెలియజేస్తున్న కార్పొరేటర్ల దగ్గరికి జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ రావడంతో వెంటనే కమిషనర్ కు మేము పడుతున్న ఇబ్బందులను తెలియజేయాలని మాకు తొందరలో సమాధానం చెప్పాలని లేనియెడల మా బిజెపి కార్పొరేటర్లందరం మీ చాంబర్లోనే నిరాహార దీక్ష చేపడతామని ఉన్న సమస్యలను తెలియజేసి వినతి పత్రాన్ని అందజేశామని అన్నారు.
ఈ కార్యక్రమంలో రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బిజెపి కార్పొరేటర్లు వంగ మధుసూదన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,రంగా నర్సింహా గుప్తా,నాయకోటి పవన్,కళ్లెం నవ జీవన్ రెడ్డి,లచ్చి రెడ్డి, ఆకుల శ్రీవాణి,చింతల అరుణ సురేందర్ యాదవ్ బిజెపి నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బారి ఎత్తున నాయకుల కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు,ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు,ఎన్ఎస్ యూఐ నాయకులు, ఐఎన్ టి యూసి నాయకులు బారి ఎత్తున్న పాల్గొన్నారు.

నాగోల్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద నిరసన..

నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):
బుధవారం రోజు ఎల్బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ (ఐఎఎస్) కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి,చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి,మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బి.ఎన్ రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహా గుప్తా, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,జోనల్ కమిషనర్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని,కాలనీలలో ఎక్కడి అభివృద్ధి అక్కడే నిలిచిపోయిందని సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కాలనీలలో విధి దీపాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో జిహెచ్ఎంసి ఉందని అన్నారు.కావున వెంటనే ప్రతి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసి అనంతరం జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ మహిళ మోర్చా ప్రెసిడెంట్ రాధిక,రాము,సంతు తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సూరారం పోలీస్ స్టేషన్ పరిధి లాల్ సాహెబ్ గూడ నిర్మాణస్య ప్రాంతంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య,ఆవులను కాసే కాపరి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న సూరారం పోలీసులు మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం



నెల్లూరు డిసెంబర్ 18 ప్రజావినికిడి:
నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం సృష్టిస్తోంది. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికి ఈ వైరస్ సోకినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలుడి ఆరోగ్యంలో సమస్యలు కనిపించడంతో స్థానికంగా ఆందోళన మొదలైంది. ఈ సమాచారం బయటకు రావడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ముందుగా నెల్లూరులోని ప్రైవేట్ ఆస్పత్రిలో బాలుడికి చికిత్స అందించారు.
అయితే, వ్యాధి నిర్ధారణ కాలేకపోవడంతో అతడిని చెన్నైకి తరలించారు. అక్కడ చికిత్స కొనసాగిస్తున్నప్పటికీ, పూర్తి నిర్ధారణ కోసం బాలుడి రక్త నమూనాలను పుణేలోని ప్రముఖ ల్యాబ్కు పంపించారు. నివేదికల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.జికా వైరస్ లక్షణాలు ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలుగా వెంకటాపురం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైరస్ గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులు, చికిత్సలు అందిస్తున్నారు. జికా వైరస్ వ్యాప్తిని నివారించేందుకు ప్రాధాన్యతతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

ప్రిన్సిపాల్ వైఖరి వల్ల విద్యార్థికి తీవ్ర గాయాలు

యాదాద్రి, డిసెంబర్ 18 ప్రజావినికిడి:యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాల లో దారుణం చోటుచేసుకుంది. ప్రిన్సిపాల్ వంటవాళ్లకు బదులుగా విద్యార్థులను వంటపనికి వినియోగించడంతో ఓ విద్యార్థి ఒంటిపై వేడి నూనె పడింది. ఈ ఘటనలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. సర్వేల్ గురుకుల పాఠశాలలో వంట మనుషులు సరిపడా లేకపోవడంతో విద్యార్థులను వంటపనికి వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో 8వ తరగతి విద్యార్థి వంట చేస్తూ వేడి నూను మీద పడేసుకున్నాడు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

టీజీ టెట్2024 పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
: టీజీ టెట్2024 పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 2వ తేదీన ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో సోషల్ స్టడీస్(పేపర్-2) పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి 5న ఉదయం సెషన్‌లో సోషల్ స్టడీస్(పేపర్ -2), మధ్యాహ్నం సెషన్‌లో మ్యాథమేటిక్స్ అండ్ సైన్స్(పేపర్-2) పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కొండెక్కిన కోడిగుడ్డు

హెూల్ సేల్ ధర రూ.7 పైన రిటైల్ రూ.8

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
కోడిగుడ్డు ధర కొండెక్కింది గతంలో ఎన్నడూ లేని విధంగా ధర పెరుగుతోంది చలికాలంలో ధరలు పెరగడం సాధారణమే అయినా ఈ స్థాయిలో పెరిగిన దాఖలాలు లేవని వ్యాపారస్తులు అభిప్రాయపడుతున్నాయి పెరిగిన ధరలతో గుడ్డు ప్రియులకు గుడ్డు కొనుగోలు భారంగా మారింది. కొద్ది రోజుల్లో కిస్మిస్ నూతన సంవత్సర వేడుకలు ఉన్నాయి వేడుకలకు అవసరమైన కేక్ ల తయారీలోనూ కోడిగుడ్ల వినియోగం భారీగానే ఉంటుంది. దీంతో వ్యాపారులు ఇబ్బంది పడే పరిస్థితి పండగలు ఉన్నందున ధరలు అదే మాదిరిగా ఉండే అవకాశం ఉందని హెూల్ సేల్ వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఇంక నిత్యం పాఠశాలల్లో గురుకులాలలో ఆశ్రమాల్లో కోడిగుడ్ల వినియోగం ఉంటుంది. పెరిగిన ధరల ప్రభావం పాఠశాల మధ్యాహ్న భోజనం పైన పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు నాలుగు నెలల క్రితం రూ. 5 వరకు ఉన్న ప్రస్తుతం హెూల్ సెల్ గానే రూ.7 పైన పలుకుతోంది. ఆగస్టు నుంచి క్రమంగా పెరుగుతూ వచ్చిన ధర డిసెంబర్ నాటికి భారీగా పెరిగింది హెూల్ సెల్ వ్యాపారులు 30 గుడ్లు అంటాను రూ. 210 కి విక్రయిస్తుంటే దానిని కొనుగోలు చేసే చిరు వ్యాపారులు ఒక్కో గుడ్డును రూ.8 వరకు విక్రయిస్తున్నారు.

భావి నగరానికి బాటలు

ఫ్యూచర్ సిటీకి రవాణా సౌకర్యం కోసం కార్యాచరణ
తొలి దశలో 458 ఎకరాలు సేకరణకు నోటిఫికేషన్

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ(భావి నగరాని)కి రవాణా సౌకర్యాల కోసం అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఈ మేరకు హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఫ్యూచర్ సిటీకి చేరుకునేలా ఔటర్ తరహాలో 330 అడుగుల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా రిజినల్? రింగ్?రోడ్డు వరకు 40 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించడంతోపాటు వెయ్యి ఎకరాల ప్రైవేటు భూములను అధికారులు సేకరించనున్నారు. ఈ సందర్భగా తొలి దశలో 458 ఎకరాలు సేకరణకు నోటిఫికేషన్? జారీ చేశారు. కొంగరకలాన్ నుంచి ఫ్యూచర్ సిటీ మీదుగా ప్రాంతీయ రింగ్‌రోడ్డుకు నిర్మిస్తున్న రహదారి శంషాబాద్ విమానాశ్రయంతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి సులభంగా చేరుకునేలా ఉంటుందని వివరిస్తున్నారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, రహదారులు, భవనాలశాఖ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు. శంషాబాద్ - పెద్దఅంబర్‌పేట్ ఔటర్ ఎగ్జిట్ నంబర్ 13 వద్ద కొంగరకలాన్ నుంచి మీర్‌ఖాన్‌పేట్‌లోని ఫ్యూచర్‌సిటీకి, అక్కడి నుంచి ఆమన్‌గల్ మండలం ఆకుతోటపల్లి వద్ద రీజనల్‌రింగ్ రోడ్డుకు అనుసంధానం చేస్తూ రోడ్డు అందుబాటులోకి రానుంది. దీనితోపాటు సర్వీస్‌రోడ్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు వికారాబాద్ జిల్లాలోని లగచర్లలో భూసేకరణపై జరిగిన రైతుల వ్యతిరేకత, దాడి ఘటనలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులు, రైతుల నుంచి భూములు సేకరిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రెవెన్యూ రికవరీ యాక్ట్, 2013 ప్రకారం అధికారులు రైతులకు పరిహారం ఇస్తున్నారు. ఇటీవలే రెవెన్యూ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయగా కొద్దిరోజులుగా కందుకూరు మండలంలోని గ్రామాల్లో సర్వే చేస్తున్నారు. కొందరు రైతులను అధికారులు తమతోపాటు తీసుకెళ్తున్నారు. పోలీసులకు సమాచారమిచ్చి సర్వే పూర్తి అయ్యే వరకు ఉండాలి కోరుతున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ గురించి ప్రకటించిన తర్వాత మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, తుక్కుగూడ ప్రాంతాల్లో భూముల ధరలు పెరిగాయి. దీంతో కొందరు రైతులు మార్కెట్ ధరలకే తమకు పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారు.

హెూంగార్డులకు పోలీసు తరహా హెల్త్ పాలసీ : మంత్రి పొన్నం

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
హెూంశాఖలో పోలీసులకు అమలు చేస్తున్న మాదిరిగానే వైద్య, ఆరోగ్య విధానాలన్నింటిని హెూంగార్డులకు కూడా వర్తించేలా చేస్తామని శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 5లక్షల నుంచి 10 లక్షలకు పెంచిందని, ఆరోగ్య శ్రీలో అనేక చికిత్స లు చేర్చామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై హెూంశాఖలో పనిచేసే సిబ్బందికి వారి సాలరీల నుండి క్రెడిట్ చేసి ఆర్‌టిసి మాదిరిగా ప్రమాదాలు జరిగినప్పుడు అందిస్తామన్నారు. హెూంశాఖలో ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే కోటి రూపాయలకు పైగా భీమా వచ్చేలా చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ భీమా పథకం ఆర్‌టిసిలో అమలు చేస్తున్నామని, అక్కడ ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కోటి రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని గుర్తు చేశారు. పోలీసుల ఆరోగ్య పరమైన అంశం తెలంగాణ ప్రభుత్వం బాధ్యతని, వారికి ప్రైవేట్ హాస్పటల్ లో ఎవరైనా చికిత్స నిరాకరిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. సిద్దిపేట పోలీసులు గజ్వేల్ లో జరిగిన ప్రమాదంలో మరణించిన దానిపై కూడా ఇప్పటికే కేసు నమోదైందని, వారికి రావాల్సినవి అన్ని బెనిఫిట్స్ ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు.

అసెంబ్లీ ముందు డ్రంకన్‌డ్రైవ్ టెస్టులు పెట్టాలి : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఘాటుగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలి.. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్టు చదవమంటే నేను చదువుతాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని అన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలని హరీష్ రావు సూచించారు.

28న చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్న వైష్ణవ్, కిషన్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈ నెల 28న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కలిసి ప్రారంభించనున్నారు. ఈ స్టేషన్‌లో ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టులు, ఆరు బుకింగ్ కౌంటర్లు, మహిళలకు, పురుషులకు వేర్వేరు వెయిటింగ్ హాల్స్, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ నిర్మించారు.ఈ టెర్మినల్ మొదటి అంతస్తులో కెఫ్-టేరియా, రెస్టారెంట్, రెస్ట్ రూం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు ఉచిత వైఫై సదుపాయం ఉంటుంది. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమయ్యాక భాగ్యనగరానికి చెందిన పలు రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభం కానున్నాయి. దీంతో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి రైల్వే స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుంది.

ఎఫ్‌డిసి చైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 18 ప్రజావినికిడి:
రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా దిల్‌రాజు బుధవారం ఉదయం పదవీ భాద్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్టీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్టీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

ఓజీలో డీజే టిల్లు భామ నేహాశెట్టి

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



జాక్‌తో ముందుకు వస్తున్న జొన్నలగడ్డ

టాలీవుడ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 37గా వస్తోంది. మేకర్స్ తాజాగా విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్‌ను 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించగా.. రిలీజ్ వాయిదా పడుతుందంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్ సినిమాను ఇదే తేదీన విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. తాజా లుక్‌లో నిర్మానుష్య ప్రదేశంలో ఓ వైపు జీపు కనిపిస్తుండగా.. మరోవైపు గన్‌ను చూడొచ్చు. రాజాసాబ్ తేదీన వస్తుండటంతో సూపర్ బజ్ క్రియేట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సిద్దు జొన్నల గడ్డ దీంతోపాటు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమా చేస్తుండగా.. మరోవైపు టిల్లు 3 కూడా లైన్‌లో ఉంది.

రాజాసాబ్ షూటింగ్ పూర్తి

గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న చిత్రం రాజాసాబ్. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు సంబంధించి అభిమానుల్లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు మారుతి. ఈ డైరెక్టర్ బచ్చలమల్లి ప్రమోషనల్ ఈవెంట్‌లో రాజాసాబ్ షూటింగ్ పూర్తయిందని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే రాజాసాబ్ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి మూవీ లవర్స్‌ను నిరాశ చెందేలా చేస్తుంది. రాజాసాబ్ విడుదల వాయిదా పడిందని వార్తలు వస్తుండగా.. మరోవైపు మీరు ఏ డేట్‌కు చూడాలనుకుంటే బాగుంటదో అదే తేదీన రాజాసాబ్ వస్తుందని మారుతి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి రాజాసాబ్ విడుదలపై మేకర్స్ నుంచి అధికారికంగా ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలి. అంతేకాదు రాజాసాబ్ టీజర్ రన్‌టైం 2 నిమిషాల 15 సెకన్లు అని ఇన్‌సైడ్ టాక్. రాజాసాబ్ మోషన్ పోస్టర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రంలో మలబారు సోయగం మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.



అచితూచి సంయుక్త మీనన్ సినిమాలు

ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళు తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.

మానవ గాత్రంతోనే సాధ్యం

- రమణ గోగుల

స్వరకర్తగా, గాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు రమణ గోగుల. కెరీర్‌లో ఎన్నో సూపర్‌హిట్ ఆల్బమ్స్ అందించిన ఆయన గత కొన్నేళ్లుగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో 'గోదారి గట్టు..' అనే గీతాన్ని ఆలపించారు. ఈ పాట మ్యూజిక్ చార్ట్స్‌లో అగ్రభాగాన కొనసాగుతున్నది. ఇప్పటికే 27 మిలియన్ల వ్యూస్‌ను దక్కించుకుంది. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'సంక్రాంతికి వస్తున్నాం' జనవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా రమణ గోగుల పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'నేను యూఎస్‌లో ఉంటున్నా. వ్యక్తిగత జీవితంలో బిజీ కావడం వల్ల ఇండస్ట్రీకి దూరంగా ఉన్నా. నేను యూఎస్‌లో ఉన్నప్పుడు చిత్ర సంగీత దర్శకుడు భీమ్స్ కాల్ చేసి తప్పకుండా పాట పాడాలని కోరాడు.సాంగ్ పంపిస్తే రెండుసార్లు విన్నా. చాలా బాగా నచ్చింది. అందులో కొత్తదనంతో పాటు మంచి ఫీల్ ఉందనిపించింది. దాంతో తప్పకుండా పాడాలని నిర్ణయించుకున్నా' అన్నారు. చాలా మంది ఫోన్ చేసి పాట బాగుందని, వాయిస్‌లో అదే మ్యాజిక్ ఉందని పొగడటం ఆనందంగా ఉందని, వెంకటేష్ కూడా ఫోన్ చేసి పాట గురించి మెచ్చుకున్నారని రమణ గోగుల తెలిపారు. మళ్లీ మ్యూజిక్ డైరెక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని, తన వద్ద వినూత్నమైన ఐడియాస్ ఉన్నాయని, మంచి కథ, దర్శకుడు కాంబినేషన్ సెట్ అయితే తప్పకుండా కంపోజింగ్‌కు సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు. టెక్నాలజీ వల్ల మ్యూజిక్ కంపోజింగ్‌లో మార్పులొచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సింగర్ అవసరం లేకుండా పాటను తయారుచేయొచ్చని, అయితే పాట తాలూకు ఆత్మ ఆవిష్కృతం కావాలంటే మావన గాత్రంతోనే సాధ్యమని రమణ గోగుల అభిప్రాయపడ్డారు. విదేశాల్లో మల్టీనేషనల్ కంపెనీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా ఎనలిటిక్స్ ప్రాజెక్ట్స్‌లో బిజీగా ఉండటం వల్ల సినిమాలకు గ్యాప్ వచ్చిందని ఆయన వివరించారు.

నా ఫెవరేట్ మూవీ గీతాగోవిందం

- దొమ్మరాజు గుకేశ్

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్, యువ కెరటం దొమ్మరాజు గుకేశ్ నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, డింగ్ లిరెన్ (చైనా)ను ఓడించి ఛాంపియన్‌గా నిలవాలన్న కల నెరవేర్చుకున్నాడు. ఈ విజయంతో గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. అయితే చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా నిలిచిన గుకేశ్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మంగళవారం సత్కరించడంతో పాటు రూ.5 కోట్ల చెక్కును బహూకరించారు. దీంతో పాటు చెస్‌ను ప్రోత్సహించడానికి అకాడమీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇదిలావుంటే.. రీసెంట్‌గా గుకేష్‌ను ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూ చేయగా.. తనకు నచ్చిన సినిమా విజయ్ దేవరకొండ నటించిన 'గీత గోవిందం' అని తెలిపాడు. గుకేష్ మాట్లాడుతూ.. నాకు తమిళంలో సూర్య నటించిన సూర్య సన్ ఆఫ్ కృష్ణన్ సినిమాతో పాటు తెలుగులో గీత గోవిందం ఇష్టం అని తెలిపాడు. ఇక హిందీలో హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన జిందగీ నా మిలేగీ దోబారా అనే సినిమా ఇష్టం అని తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం గీత గోవిందం. పరశురాం దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా.. రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613